

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

మంగళవారం, 1 జులై 2025

8 పేజీలు


## నేడు ఎన్.టి.ఆర్.భరోసా పెన్షన్లు

# నూరుశాతం ఇంటివద్దే ఇవ్వాలి

**- జిల్లాలో 2,58,098 మంది ఫించన్ దారులకు రూ.112.73 కోట్లు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:**రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసాపింఛన్ల పంపిణీ లబ్ధిదారుల ఇంటివద్దనే నూరుశాతం జరగాలని, పంపిణీలో ఏవిధమైన సమస్యలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లాలో జులై నెల ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల చెల్లింపులు జూలై 1వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభించాలన్నారు. జిల్లా లో జులై నెలలో 2,58,098 మందికి పెన్షన్ల పంపిణీకి రూ.112.73 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.మొదటి రోజునే నూరుశాతం పెన్షన్ల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనివార్య కారణాలచేత జూలై1 వ తేదీన తీసుకోని వారికి జూలై 2 వ తేదీ న పంపిణీ చేయాలన్నారు. జిల్లా లో 5275 మంధి సచివాలయ,ఇతర ప్రభుత్వ సిబ్బంది తో ఫించనల పంపిణీకి ఏర్పాటు చేయడమైనదన్నారు.సంబంధిత సిబ్బంది ద్వారా జూలై 1వ తేదీ 7 గంటల నుండి ఎన్.టి.ఆర్.భరోసా పెన్షన్ల పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అంధించడం జరిగిందన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి





**- అర్జీల పరిష్కారంలో అలసత్వం సహించేది లేదు : జిల్లా కలెక్టర్**

**భీమవరం,మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సంబంధించి జిల్లా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి త్వరితగతిన పరిష్కారం తీసుకోవాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్‌తో పాటు,జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసి రెడ్డి, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణరెడ్డి,డ్వామా పిడికెసిహెచ్ అప్పారావు, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 256ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారులు లాగిన్‌లో పూర్తిస్థాయిలో పరిజ్ఞానాన్ని అవగాహన కలిగి ఉండాలని అధికారులును ఆదేశించారు.

**- స్వీకరించిన ఫిర్యాదులో కొన్ని -** పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామానికి చెందిన బోడపాటి రమేష్ అర్జీ సమర్పిస్తూ,

- తరువాయి 2లో..

# సిఎం సహాయనిధితో ఆర్థిక భరోసా

**- 33 మందికి రూ.20.51 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 33 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20.51 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీ శాంతినగర్‌లోనిక్యాంప్ కార్యాలయంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తాను ఎంపీగా గెలిచిన ఏడాది కాలంలో రూ.3.50 కోట్లు తమ కార్యాలయం ద్వారా బాధితులకు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించి తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం ద్వారా సేవలు పొందవచ్చునిఎంపీ పేర్కొన్నారు. అత్యవసర సమయంలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక వెసులుబాటు కల్పిస్తుందని ఎంపీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సమర్థవంతంగా పనిచేస్తుందని ఎంపీ తెలిపారు.

# కేరళ డీజీపీగా వీరవాసరం వాసి రావాడ చంద్రశేఖర్

**- స్వస్థలంలో బంధు,మిత్రుల ఆనందోత్సాహాలు**




**వీరవాసరం,మేజర్‌న్యూస్:** కేరళ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం కు చెందిన రావాడ ఆజాద్ చంద్రశేఖర్ నియమితులయ్యారు.కేరళనూతన డీజీపీగా చంద్రశేఖర్‌ను నియమిస్తున్నట్లు ఆరాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన విషయం తెలియడంతో చంద్రశేఖర్ స్వగ్రామం వీరవాసరంలో ఆయన బంధు మిత్రులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. 1991లో ఐ.పీ.ఎస్‌కు ఎంపికైన చంద్రశేఖర్ కేరళ క్యాడర్ లో ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు. కేరళలో పోలీస్ ఉన్నతాధికారిగా పలుకీలకబాధ్యతల్లో సమర్థవంతంగా వ్యవహరించి భారత రాష్ట్రపతి నుంచి ఉత్తమసేవల అవార్డును అందుకున్నారు.అక్కడ నుంచి డిప్యుటేషన్‌పై కేంద్ర సర్వీసుల్లోకి వెళ్ళారు. సెంట్రల్ ఇంటిలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరక్టర్ హోదాలో పనిచేస్తున్న చంద్రశేఖర్ ను ఇటీవలే సెంట్రల్ కేబినెట్ సెక్రటెరియేట్ (స్పెషల్ సెక్యూరిటీ) కార్యదర్శిగా కేంద్రప్రభుత్వం నియమించింది. ఇంకా ఆ బాధ్యతల్లో చేరకనే కేరళ ప్రభుత్వం ఆయనను డీజీపీ గా ప్రకటించింది. కేరళ రాష్ట్ర డీజీపీ ధర్వేష్ సాహెబ్ ఈరోజు పదవీవిరమణ చేస్తుండటంతో, ఆ రాష్ట్ర ప్రభుత్వం నూతన డీజీపీని నియమించింది.ఇదే విషయమై చంద్రశేఖర్‌కు ఆత్మీయుడైన జీ.వీ.వీ. ప్రసాద్ మాట్లాడుతూ ఇష్టపడి చదువుకుని కష్టపడే తత్త్వం వున్న ప్రతీ ఒక్కరూ మహోన్నత వ్యక్తిత్వం గల చంద్రశేఖర్‌లా ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు.

# గోదావరిలో దిగి నిరసన తెలిపిన ఇంజనీరింగ్ కార్మికులు



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** గత వారం రోజులుగా మున్సిపల్ ఆఫీసు ఎదురుగా సమస్యల పరిష్కారం కోరుతూ ఇంజనీరింగ్ కార్మికులు నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. కాగా సోమవారం కార్మికులంతా వశిష్ట గోదావరిలో దిగి అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని గోదావరి నుండి నినాదాలు చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జరుగుతున్న ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు పి.రత్నం, విఫణి, యం సత్యనారాయణ, కేకాశీ బాబు, సి హెచ్ వాసు,ఏ మధు, యం సుజాత,టి కళ్యాణి, యస్ దేవీ, కే ఆనంతలక్ష్మి యస్ కే అమీనా భవాని తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తే ప్రజల హృదయాలలో నిలిచిపోతారు





### – విప్ నాయకర్,ఆర్డీఓ దాసిరాజు

**నరసాపురం,మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తే ఎల్లప్పుడూ ప్రజల హృదయాలలో నిలిచిపోతారని రాష్ట్ర ప్రభుత్వవిప్ బొమ్మిడి నాయకర్, ఆర్డీవో దాసిరాజులు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సెమినార్ హాల్లో జరిగిన సోడదాసి మోహన రావు పదవీ విరమణ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిధులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎంపీపీ మైలబత్తుల సోనీ అధ్యక్షత వహించారు. ఈ సభలో నాయకర్, ఆర్డీవో రాజులు మాట్లాడుతూ మోహనరావు ఏ పంచాయతీలో పనిచేసిన ప్రజల నుండి మంచి మనిషిగా గుర్తింపు పొందారన్నారు. 26 ఏళ్ల పాటు కార్యదర్శిగా పనిచేసి ఎక్కడా కూడా చెడ్డ పేరు తెచ్చుకోలేదన్నారు. గతం లో నర్సాపురం మండలంలో కూడా పనిచేసిన సందర్భంలో మోహనరావు మా పంచాయతీ నుండి వెళ్లిపోయారు. ఆయన ఉంటే ఇబ్బందులు ఉండేవి కాదు. ఏ పని అయినా తొందరగా చేసేవారు అని ఆ గ్రామ ప్రజలు చెప్పేవారని గుర్తు చేశారు. సరిపల్లి పంచాయతీ కార్యదర్శిగా తక్కువ కాలం నుండి పనిచేస్తున్నప్పటికీ పార్టీలకతీతంగా, కులమతాల కతీతంగా మోహనరావును అందరూ ఇష్టపడ్డారన్నారు. ఇటువంటి వ్యక్తి మరి కొంతకాలం సర్వీసులో ఉంటే ప్రజలకు మేలు చేసేవారని ఆ గ్రామస్తులు అంటున్నారని వారు తెలిపారు. పదవీ విరమణ సందర్భంగా మోహనరావు దంపతులను విప్ నాయకర్, ఆర్డీవో రాజు, తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజు, మొగల్తూరు ఎంపీడీవో త్రిశూలపాని, ఏవో వీరభద్రరావు, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, సరిపల్లి సర్పంచ్ ఈదా సురేష్ బాబు,సోడదాసి శ్రీధర్ తదితరులు ఘనంగా సత్కరించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన కార్యద ర్శులు, సర్పంచులు, వీఆర్వోలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు టీ నర్సాపురంలో పిజిఆర్ఎస్ నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి గారికి వినతి పత్రం అందజేసిన సామాజి కార్యకర్త యస్‌డి నాసర్ పాషా**

**టి నరసాపురం,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు టి.నర్సాపురంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథులుగా,ఇతర ఉన్నతాధికారులు విశిష్ట అతిథులుగా కలెక్టర్ నేతృత్వంలో నరసాపురంలో పిజిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయం నిర్వహించిన పీజీఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో టి.నరసాపురంకి చెందిన సామాజిక కార్యకర్త యస్‌డి నాసర్ పాషా కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.నర్సాపురం మండల ప్రజలు అనేక దీర్ఘకాలిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పరిష్కారం దిశగా టీ నర్సాపురం మండల కేంద్రంలో పిజిఆర్ఎస్ నిర్వహించాలని కోరారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు చింతలపూడి టీ నర్సాపురం ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలి,టీ నర్సాపురం బంధంచర్ల రోడ్డు సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలి మురుగునీటి కాలువలు నిర్మించాలి ,మక్కినవారిగూడెం, గండిగూడెం, లక్ష్మీపురం రోడ్లు అభివృద్ధి చేయాలి,వర్షాకాలం ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా టి.నర్సాపురం ఎర్ర చెరువు ముంపు నివారణ చర్యలు చేపట్టాలి,టి నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి)లో పెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలి ఆసుపత్రి ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ అమలు చేయాలి,చింతలపూడి మండల పరిధిలోని రాఘవాపురం వెలగలపల్లి అల్లిపల్లి టి.నర్సాపురం రోడ్లు మరమ్మతులు చేపట్టాలి, చింతలపూడి మున్సిపాలిటీ చెత్త డంపింగ్ కొరకు ప్రత్యేక స్థలం కేటాయించాలి,టీ నర్సాపురం రోడ్డులో చెత్త డంపింగ్ నివారించాలి కోరారు. ఈ కార్యక్రమంలో యస్ డి జమీలా బేగం పాల్గొన్నారు.

### జూలై 3, 4 తేదీలలో పెదపూడి విజయ్‌కుమార్ జిల్లా పర్యటన

**అమలాపురం, మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధ్యక్షులు డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ జూలై 3, 4 తేదీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలలో పర్యటించను న్నారని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. పెద్దిరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడేపల్లి నుండి తూర్పు గోదావరి జిల్లా చేరుకుని తూర్పు గోదావరి, మరియు డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో జూలై 3,4 తేదీలలో పర్యటించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ కుమార్ జూలై 4వ తేదీ శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రింటు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాత్రికేయుల సమావేశం నిర్వహిస్తారని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. పెద్దిరాజు ప్రకటనలో తెలిపారు.

# గంజాయి-మద్యం నియంత్రించాలి

**– మరిడమ్మ జాతరలో అశ్లీల నృత్యాలకు అనుమతి ఇవ్వకూడదు**

**– సిపిఎం పార్టీ ఆర్డీఓకి వినతి**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్దిగాంచిన శ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నెల రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, అమ్మవారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు పెద్దాపురం పట్టణానికి రావడం జరుగుతుందని, కావున ఈ సందర్భంగా నిర్వహించే జాతరలో అశ్లీల నృత్యాలు, జరగకుండా చర్యలు తీసుకోవాలని సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు తెలుపుతూ మద్యం మత్తులో, గంజాయి మత్తులో యువత విచక్షణ కోల్పోయి వ్యవహరిస్తున్నారని, ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దీనికి సంబంధించి చర్యలు తీసుకోవలసిందిగా వారు కోరారు.

# మాతృ,శిశు మరణాల సబ్ కమిటీ సమావేశం



**భీమవరం,మేజర్ న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయి అధ్వర్యంలో మాతృ మరణాలు,శిశు మరణాలు సబ్ కమిటీ అంతర్గత సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఈ త్రైమాసికంలో జరిగిన ఒక మాతృ మరణం,15(0-5) శిశు మరణాలు కారణాలుపై సంబంధిత వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏ.ఎన్.ఎమ్, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలతో సమగ్ర విశ్లేషణ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధాలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ సూర్య నారాయణ,గర్భకోశ వ్యాధుల నిపుణులు డా.నవీన్, డా.లక్ష్మి., చిన్న పిల్లలు వ్యాధి నిపుణులు డా.ప్రవీణ్., మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి శ్రీ లక్ష్మి.,మత్తు వైద్యులు డా.స్వర్ణ లత.,డా.పద్మ.,డిపిహెచ్ఎన్ఓ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి

తనకు ఇద్దరు కుమార్తెలని నా పెద్ద కుమార్తె బోడపాటి గ్రిష్మ శ్రీకి సెంటిఅన్స్ హైస్కూల్ తాడేపల్లిగూడెం నందుఫ్రీ సీటు వచ్చిందని, స్కూల్ యాజమాన్యం అడ్మిషన్ ఇవ్వడానికి నిరాకరి స్తున్నారన్నారు. ఒక కిలోమీటర్ దూరంలో ఉంటే ఇస్తామన్నారు. మేము మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నామని దయచేసి నా కుమార్తెకు స్కూలు అడ్మిషన్ ఇప్పించాలని కోరారు. పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామానికి చెందిన దిద్ది శివాని,మాకు ఎటువంటి ఆస్తిపాస్తులు లేవని, అద్దె ఇంట్లో నివాసము ఉంటూ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నామని,తనకు ఇంటి స్థలం ఇప్పించాలని అర్జీ ఇచ్చారు. నరసాపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీకి చెందిన బండి వెంకట నరసమ్మ అర్జీ సమర్పిస్తూ నాకు ఇద్దరు కుమారులని, కొత్త కాలనీ నందు ఉన్న స్థలంలో గృహం నిర్మించుకుని ఉంటున్నాని, నన్ను ఇంటి నుండి బయటకు గెంటేసారని నా ఇల్లు నాకు ఇప్పించాలని అర్జీ సమర్పించారు. వీరవాసరం మండలం కొణితివాడ గ్రామానికి చెందిన నరసన్న చెరువు నుండి కోడి గాంధీ అర్జీని సమర్పిస్తూ, మండలంలోని పంజా వేమవరం గ్రామంలో 1.2 ఎకరములు భూమి ఉన్నదని, కొలతలు చూపించగా 98 సెంట్లు మాత్రమే ఉందని, మిగిలిన 4 సెంట్లు సరిహద్దు భూముల్లో ఉన్నదన్నారు. రెండు సార్లు అధికారులకు ఫిర్యాదు చేయగా న్యాయం జరగలేదు. సర్వే చేయించి నా భూమి నాకు రికార్డు ప్రకారం కొలతలు అప్పచెప్పాలని ఫిర్యాదు చేశారు. ఇరగవరం మండలం కావలిపురం గ్రామానికి చెందిన తణుకు ప్రసాదరావు అర్జీ సమర్పిస్తూ, తాను పంచాయతీ వాచ్మెన్ గా పనిచేసి రిటైర్డ్ అయ్యానని 1/1/ 2024 నుండి పింఛన్ రావడం లేదన్నారు. కావున దయవుంచి పింఛను, ఏరియస్ వచ్చేలా చూడాలని కోరారు. ఉండి మండలం చినపులేరు గ్రామం నుండి ఎం. సత్యనారాయణ అర్జీనిస్తూ తాను 80 సెంట్లు చేపల చెరువు సాగు చేసుకుంటున్నానని, నా సరిహద్దు రైతు చేపల చెరువు సాగుకు మాత్రమే అనుమతి తీసుకుని ఉప్పునీటి రొయ్యలు సాగు చేయుచున్నందున సరిహద్దులో ఉన్న చెరువు చేపల పెంపకం కు నష్టం జరుగుచున్నది. దయచేసి పరిశీలించి ఉప్పునీటి రొయ్యల సాగు నిలుపుదల చేయవలసిందిగా కోరుచున్నాను. వీరవాసరం మండలం బలుసు గొయ్యి పాలెం గ్రామం నుండి కవురు ఝాన్సీ లక్ష్మి అర్జీ సమర్పిస్తూ, నాకు 50 సెంట్లు భూమి ఉన్నదని జాయింట్ ఎల్ పి ఎం వలన 3.42 ఎకరాలు భూమిగా చూపిస్తున్నది. అందు వల్ల తల్లికి వందనం పథకం నిలుపుదల చేశారని,సరిచేసి తల్లికి వందనం పథకం డబ్బులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపుల కలకలం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పోణంగి గ్రామానికి చెందిన వి.రాజేశ్వరి అనే మహిళను సోమవారం మధ్యాహ్నం దాడి చేసిన భర్త,కుటుంబ సభ్యులు. గత ఏడాది భీమడోలుకి చెందిన వనచర్ల నాగ పవన్ కుమార్ కు వివాహం చేసిన కుటుంబ సభ్యులు. వివాహం అనంతరం అతడు తన తల్లి జయలక్ష్మి, ఆడపడుచు అనూషతో కలిసి నిత్యం అధిక కట్నం తీసుకురావాలంటూ బాధితురాలకు వేధింపులు చేస్తున్నట్లు సమాచారం. అత్త కుటుంబ సభ్యులు అడిగిన డబ్బులు తీసుకు రాలేదన్న నేపథ్యంలో రాజేశ్వరిని తన తల్లి ముందే తీవ్రంగా గాయపరిచిన భర్త పవన్ కుమార్,తల్లి జయలక్ష్మి,అనూష. తీవ్రంగా గాయపడిన రాజేశ్వరిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించిన కుటుంబ సభ్యులు. విషయం తెలుసుకున్న జిల్లా మహిళా పోలీస్ సిబ్బంది బాధితురాలు ఫిర్యాదు మీదకు కేసు నమోదు చేశారు.

### ఏజెన్సీలో 180 కిలోలు గంజాయి పట్టివేత

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం పరిధిలో 180 కిలోలు గంజాయిని పట్టుకొని, స్వాధీనం చేసుకున్నట్లు రంపచోడవరం ఎక్సైజ్ సిఐ శ్రీధర్ సోమవారం తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్‌మెంట్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్,ఆంధ్రప్రదేశ్ ఆదేశాలు మేరకు ఎస్‌టిఇఎఫ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దేవదత్తు ఆధ్వర్యంలో ఎస్‌టిఇఎఫ్ ఇన్స్పెక్టర్ త్రినాథ్, రంపచోడవరం ఎక్సైజ్ సిఐ శ్రీధర్, ఎస్ఐ పైడేశ్వరరావు, సిబ్బంది దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామ సమీపంలో రూట్ వాచ్ చేస్తుండగా ఆటోలో అక్రమంగా తరలిస్తున్న గంజాయి, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 180 కిలోలు గంజాయిను స్వాధీనపరుచుకున్నట్లు సిఐ శ్రీధర్ తెలిపారు. గంజాయి రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు.

# సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు



**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, డ్వామ పిడి కేసి కేసిహెచ్ అప్పారావు, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, డీఈవో ఇ.నారాయణ తదితర జిల్లా అధికారులు కలెక్టర్ చదలవాడ నాగరాణితో కేక్ ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్, పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా నిరంతరం కృషి చేయడం,రెడ్ క్రాస్‌కు పలువురు దాతల నుండి రక్త సేకరణకు ప్రోత్సహించడం, పలు సామజిక సేవా కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా రాష్ట్రస్థాయిలో రెడ్ క్రాస్ అవార్డు పొందడం గర్వకారణం అన్నారు.గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదల సమయంలో జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆహారం,మందులు,దుస్తులు తదితర సామాగ్రిని వరద బాధితులకు అందజేయడంతో పాటు, రాష్ట్రంలోనే అత్యధిక మొత్తాన్ని సుమారు రూ.1.20 కోట్లు నగదును వరద బాధితులకు అందజేసేందు కు సీఎం రిలీఫ్ ఫండ్‌కి జమ చేయడం ఎంతో ముదావహం అన్నారు. టీ.బీ వ్యాధిగ్రస్తులు 25 మంది రోగులను దత్తత తీసుకొని వారికి పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు ఆర్థిక సహాయం అందజేయడంలో వారి దాతృత్వానికి కొలమానం అన్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్లో జరిగే పీజిఆర్ఎస్ కు వచ్చే ఫిర్యాదుదారులకు అల్పాహారం, సురక్షితమైన త్రాగునీరు అందించేలా కృషిచేసి వారి అభిమానాన్ని చూరగున్నారని కొనియాడారు. యోగా అభ్యాసనలో జిల్లా ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేసి రాష్ట్రస్థాయి అధికారుల మన్ననలు పొందారన్నారు.జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వీధి దీపాలు, త్రాగునీరు అందించాలి




**పెనుగొండ,మేజర్ న్యూస్:** సిద్ధాంతం ఘటాలదిబ్బ ప్రాంతంలో గత ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వ కాలనీలో ఇంతవరకు అధికారులు సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఎటువంటి విన్నపములు పట్టించుకోలేదని సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి ఎస్.కె. పాదుషా అన్నారు. సోమవారం సిద్ధాంతం గ్రామపంచాయతీ వద్ద ఆ ప్రాంత ప్రజలతో ధర్నా నిర్వహించి కార్యదర్శి వై కిషోర్ బాబుకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సుమారు 30 కుటుంబాలు నూతన కాలనీలో ఇళ్ళు నిర్మించుకుని నివాసం ఉంటున్నా కనీసం రోడ్లు, వీధిలైట్లు, త్రాగునీరు, డ్రైనేజీ సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు. రోడ్లు నిర్మిస్తే పలు కుటుంబాలు ఇళ్ళునిర్మించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.చాలాసార్లు పంచాయతీ చుట్టూ ప్రజలు కాళ్లు అరిగేలా తిరిగినా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. వీధిలైట్లు లేక దారి వెంబడి వెళుతున్న ప్రజలకు పాములు అడ్డువచ్చిన సందర్భంలో మూడు రోజుల క్రితం భార్య భర్త మోటారుసైకిల్తో బోల్తా పడిపోవడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులతో పాటు సిపిఎం నాయకులు ఎస్ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మహిళా కళాశాల సిబ్బంది నిరసన



నరసాపురం, మేజర్ న్యూస్: స్థానిక బిజిబిఎస్ మహిళా కళాశాల సిబ్బంది నిరసన కొనసాగుతూనే ఉంది. కళాశాలలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందిని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ ఉద్దేశపూర్వకంగా తొలగిస్తున్నట్లు నోటీసులు అందించారని ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ కళాశాల గేటు ముందు నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే.

కాగా సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో దాసిరాజుకు వినతి పత్రం అందించారు. తమ కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేసి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరసన తెలియజేస్తామని వారు అన్నారు.

# అధ్వాన్నంగా ఆర్అండ్‌బి రోడ్డు - కనీసం ప్యాచ్ వర్క్ కూడా లేదు



**పెనుమంత్ర,మేజర్ న్యూస్ :** మండలంలోని పొలమూరు నుండి ఇరగవరం మండలంలోని పొదలాడ వరకు ఉన్న ఆర్అండ్‌బి రోడ్డుఅధ్వాన్నంగా ఉన్నందును ఈమార్గంలోప్రయాణం కష్టం అయ్యిందని స్థానికులు వాపోయారు. ఇటీవల ఈ రోడ్డులో నాగళ్ళ దిబ్బ నుండి పొలమూరు పాఠశాలలోస్కూల్ ఏజ్ చిల్డ్రన్స్ డ్రైవ్‌లో విద్యార్థులను, పేరెంట్స్ ను కలవడం కోసంవెళ్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు బండిస్కిడ్ అయ్యి క్రింద పడ్డారు.కాగా, ఈ ప్రమాదంలో ఒకరికి చెయ్యి విరిగి, మెడికల్‌సెలవులోకి వెళ్లగా, ఒకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారంపొలమూరు – పొదలాడ రోడ్డు రిపేర్‌కి కూటమి ప్రభుత్వం సుమారు నలభై లక్షల రూపాయలు మంజూరు చేసిందని తెలిసిందని,అయితే ఇక్కడ రిపేర్ పనులు అర కొరగా చేయడం జరిగిందన్నారు. పొలమూరు నుంచి నాగళ్ళదిబ్బ వరకు ప్యాచ్ వర్క్ చేసి నాగళ్ళదిబ్బ నుంచి చెన్నాడ చెరువు వరకూ ప్యాచ్ వర్క్ చెయ్యలేదని, చెన్నాడ చెరువు నుంచి బ్రాహ్మణ చెరువు వరకూ ప్యాచ్ వర్క్ చేసారు, మధ్యంలో చెన్నాడ చెరువు మాత్రమే వదిలేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇక్కడినుండి సుమారు 15, మంది పిల్లలు పొలమూరు స్కూల్ కి వెళ్ళుచున్నారు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఇక్కడి ప్రజలు, రైతులు పొలమూరు, నౌడూరు ప్రయాణం చేస్తారు వాళ్ళు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

ఈ రోడ్డు విషయంపై ఆర్ అండ్ బి అధికారులులనుఅడిగితే గ్రాంట్ సరిపోలేదు అంటున్నారని చెప్పారు. ఈమధ్యనే రొయ్యల చెరువుల రైతులు మట్టి రోడ్డు మీద వదిలేసి,కనీసం ఆ మట్టి తొలగించడంలేదని,ఈ విషయంలో ఆధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ రోడ్డు పరిస్థితి,అవస్థలు పట్ల సోమవారం జిల్లా కలెక్టర్‌కి స్థానికులు పలువురు వినతి పత్రం అందించి, పరిస్థితులు వివరించినట్లు తెలిపారు.

# జాస్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**లింగపాలెం, మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం అదే గ్రామానికి శివారు సుందర్రావుపేటకు చెందిన తొర్లపాటి రవి అనే రైతుకి చెందిన మూడు గేదెలను గుర్తుతెలియని వ్యక్తులు అతి కిరాతకంగా నరికి చంపడం దానిపై పోలీసులు విచారణ చేపట్టిన నేపథ్యంలో ఆ కుటుంబానికి బాసటగా జాస్తి ఫౌండేషన్ అధినేత, టిడిపి సీనియర్ నాయకులు జాస్తి లక్ష్మీనారాయణ రూ.5వేలు అందిచ్చి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూంపాటి కిషోర్, బీసీ సెల్ అధ్యక్షులు తాళం సోంబాబు, మండల రైతు ప్రధాన కార్యదర్శి గంటా నాగ రాజేంద్ర పండు, గంట కేశవ బాబు, గద్దె వెంకటేశ్వరరావు, జాస్తి నవీన్, కంభం భాస్కరరావు,మందలపు ధనుంజయరావు, శ్రీను పాల్గొన్నారు.

# నేడు కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల ఇస్కాన్ శ్రీ జగన్నాథ రథ యాత్ర ఊరేగింపు సందర్భంగా జులై 1వ తేదీ మంగళవారం మద్యాహ్నం 4 నుండి రాత్రి 9 వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయములో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో మెయిన్ బజార్, అగ్రహారం,న్యూ మార్కెట్,గజ్జల వారి చెరువు ఏరియా,గడియార స్తంభం,కుండి సెంటర్,నవాబ్ పేట,వెన్నవల్లివారి పేట,సత్యనారాయణ పేట,పెరుగు చెట్టు ఏరియా పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని,కనుక వినియోగదారులు సహకరిచాలని ఆయన కోరారు.

# సివిల్ రైట్స్ డేలో పాల్గొన్న తాసిల్దార్



**నరసాపురం,మేజర్‌న్యూస్:**పట్టణంలోని 29వ వార్డులో సోమవారం నిర్వహించిన సివిల్ రైట్స్ డేలో ముఖ్యఅతిథిగా తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి రాజు, జిల్లా లీగల్ ఎస్సీ అధ్యక్షులు కోమానపల్లి భాను కుమారి, డిజిటల్ అసిస్టెంట్ శివశంకర్, వీఆర్వో ప్రేమ కుమారి పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన వైసిపి నేత జయ సరిత



**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల వీవర్స్ కాలనీ లో ఉన్న జీవి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ స్కూల్‌లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలను పెన్నులు,బిస్కెట్ ప్యాకెట్‌లు అందజేసిన న్యాయవాది,వైసిపి నాయకురాలు కర్రా జయ సరిత. మాట్లాడుతూ విద్యతోనే అత్యుత్తమ విలువలతో కూడిన జీవితం వస్తుందని విద్యార్థులకు తెలిపారు.ఈ సేవా కార్యక్రమాల్లో రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రచార విభాగం ప్రదాన కార్యదర్శి పెచ్చేటి కృష్ణాజి, వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు.., జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్ ,సినియర్ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు మామిడిశెట్టి చిట్టిబాబు ,, వీరా మల్లికార్జునుడు, రామాంజుల చిన మదు, పెచ్చేటి లక్ష్మివిమల, ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి. ఉపాధ్యాయులు లీలా కుమారి. మధు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో 10 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం




**– మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు వెల్లడి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం ఎజెండాలో పొందుపరిచిన 10 అంశాలు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని మేయర్ తెలిపారు. ఎజెండాలోని అంశాలను మేయర్ ఈ విధంగా వివరించారు. మెడికల్ కాలేజీ విద్యార్థినీ,విద్యార్థులు హాస్టల్ నిర్మాణం కొరకు 2.20 సెంట్లు స్థలాన్ని ఇచ్చుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. అల్లూరి సీతారామరాజు స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి అభ్యర్థన మేరకు. అల్లూరి సీతారామరాజు పేరుతో ఉన్న స్టేడియంలో మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు విగ్రహ ఏర్పాటుకు అనుమతించడం జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణకు ఉపయోగించే క్లాప్ వెహికల్స్‌కు సంబంధించిన బకాయిలు 3 కోట్ల 12 లక్షల రూపాయలు చెల్లించుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందని. అదేవిధంగా ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు గోదావరి నుండి వచ్చే జలాలను దెందులూరు సమీపంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 2011 వ సంవత్సరంలో నిర్మించారని. ఆ ట్యాంకు 16.5 మీటర్లలోతు నీరు నిల్వచేసే సామర్థ్యం కలదన్నారు. ఈ సంవత్సరం 13.5 మీటర్ల వద్ద వాటర్ లెవెల్ వచ్చేసరికి అకస్మాత్తుగా లీకేజీ ఏర్పడిందన్నారు.దీంతో సీఈసీడీవో వారి బృందం ట్యాంకును పరిశీలించి ట్యాంక్ బండ్ పునర్ నిర్మించాలని గట్లు బలోపేతం చేయాలని సూచించారు.వారు సూచనలు ఆధారంగా అత్యవ సరంగా ఆ పనులు చేయవలసిన ఆవశ్యకత ఉన్నందున.5కోట్ల 14 లక్షల రూపాయల పనులు నిర్వహణకు సభ్యులు అనుమతించారన్నారు. 2023–24 సంవత్సరాల కు సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు రెండవ ఇన్స్టాల్మెంట్లో టైడ్ అన్ టైడ్ గ్రాంట్ కింద వచ్చిన నిధులతో నిర్వహించే పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. స్థానిక అశోక్ నగర్‌లో ఉన్న శాంతి వనం అశోక్ నగర్ బరియల్ గ్రౌండ్ డెవలప్మెంట్ సొసైటీ వారు అభ్యర్థన మేరకు బరియల్ గ్రౌండ్ అభివృద్ధి,మెయింటినెన్స్ చేయు బాధ్యతలు సొసైటీ వారికి అప్పగించామని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు,కమిషనర్ ఏ.భానుప్రతాప్,అదనపు కమిషనర్ జి.చంద్రయ్య,డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి,ఎంఈఈ. సురేంద్ర బాబు అన్ని సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయండి




**– జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలో సిపిఐ,ప్రజాసంఘాల నిర్మాణం చేసుకోవాలని, రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చెయాలని జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. సోమవారం జీలుగుమిల్లి లో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం వారి హక్కులను కాపాడడం కోసం సిపిఐ 100 సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలను ఉద్యమాలను గుర్తు చేశారు. జూలై 5,6,7 తేదీల్లో చింతలపూడిలో జరిగే జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఈ మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే లో చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, కారం దారయ్య, బాడిశ రాము, జంగారెడ్డిగూడెం, కుక్కునూరు, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం మండల కార్యదర్శులు జెవి రమణరాజు, కోన్నే లక్ష్మయ్య,తాడిగడప ఆంజనేయరాజు,చోడెం దుర్గ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య,కూరాకుల బాబురావు, నాయకులు కారం బొజ్జి, శ్రీనివాసరావు, కారం కూమారి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై నిరాధార కథనాలు ప్రసరించిన వ్యక్తి అరెస్

**– జనసేన నాయకులు హర్షం**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పై నిరాధార కథనాలు సోషల్ మీడియాలో ప్రసారం చేసిన వ్యక్తిని అరెస్టు చేయడంపై జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నిరాధార అసత్య కథనాలను ప్రసరించి బ్లాక్ మెయిల్ కి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అనే విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు సోమవారం జీలుగుమిల్లిలో జగదాంబ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టించిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీస్ అధికారులకు సెల్యూట్ చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి గుర్తింపులేని ఈ పేపర్ ద్వారా ఓ ఆంగ్ల పత్రిక పేరుతోవిలేకరినంటు పలువురుని బెదిరిస్తూ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పై గత ఆరు నెలలుగా అవాస్తవ కథనాలు ఈ పేపర్ పిడిఎఫ్ ద్వారా ప్రచారం చేసి ఎమ్మెల్యే ప్రతిష్టను భంగపరచడమే కాకుండా ప్రజలందరినీ ప్రక్కదవ పట్టించాడని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యే కి ఫోన్ చేసి 25 లక్షలు డిమాండ్ చేయగానిబద్ధతతో ఉన్నఎమ్మెల్యేబాలరాజు స్పందించకపోవ డంతో ఇటువంటి తప్పుడు రాతలు ప్రసరించినట్లు జనసేన నాయకులు



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన కుకునూరు టీ నర్సాపురం బుట్టాయిగూడెం కొయ్యలగూడెం మండల అధ్యక్షులు మునిశెట్టి యుగంధర్,అడపా నాగరాజు, నాయకులు మాదేపల్లి శ్రీను, సరిపల్లి సత్యనారాయణ రాజు,బుడిపిటి చిరంజీవి రాయి సుబ్బారావు పద్దం వెంకటకృష్ణ ఏడు మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసులు త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు ప్యానల్ న్యాయవాదులతో సమీక్ష నిర్వహించారు. కక్షిదారులకు ఉచితంగా వాదించే కేసులు పైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫ్రీ లీగల్ ఎయిడ్ ద్వారా అందించే కేసులలో కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.జులై 5వ తేదీన నిర్వహించి జాతీయ లోక్ అదాలత్ నందు కేసుల పరిష్కారానికి న్యాయ వాదులు కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి కేసుల పరిష్కారాన్ని కృషి చేయాలని సూచించారు. ప్యానెల్ న్యాయ వాదులు న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొని కక్ష దారులకు న్యాయ సేవలు మరింత చేరువైయోందుకు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.యన్.వి మునేశ్వర ప్యానెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉండాలి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం తెలుగు దేశం పార్టీ సర్వసభ్య సమావేశం చినతాడేపల్లిలోని వెలమ కళ్యాణ మండపం నందు వైభవపీతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధి బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, నియోజకవర్గ పరిశీలకులు నక్కా చిట్టిబాబు హాజరయ్యారు. పార్టీ కార్యక్రమాల గురించి, ప్రజల ఆకాంక్షలు, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్ని చర్చించారు. ప్రజల కోరుకుంటున్న వారి ఆకాంక్షలను అధిష్టానానికి తెలియజేయాలని వక్తలు తెలియజేశారు. ఏడాదిలోపే పెన్షన్లు అన్నా క్యాంటీన్ మత్స్యకార భరోసా తల్లికి వందనంతో పాటు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. జూలై మాసంలో అన్నదాత సుఖీభవ, ఆగస్టు మాసంలో ఉచిత బస్ పథకం అమలు చేయనున్నట్లుగా ఇటువంటి ప్రజా ప్రయోజకరమైన కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉండాలని వక్తలు సూచించారు. అనంతరం మాజీ ఎంపీపీ రవికుమార్ను రూరల్ మండలం అధ్యక్షుడిగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, కిలపర్తి వెంకట్రావు, రామ్ లక్ష్మణ్, సుబ్బరాజు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెదవేగి ఆయిల్ పామ్ ఫ్యాక్టరి ప్రవేటీకరణ చేయవద్దు

**– జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కొఠారు వినతి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పెదవేగిలో ఏపీ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ప్రవేటీకరణ చెయ్యాలన్న ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ని మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి కలిసి వినతి పత్రం అందజెశారు. అదేవిగంగా జిల్లాలో కోకో రైతులు ఇబ్బందులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# రద్దు పరిచిన పాఠశాలలు పునరుద్ధరించాలి

జిల్లా కలెక్టర్‌కు ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యుల వినతి



ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : ముదినేపల్లి మండలంలో చేవూరు, కాకరవాడ , కోడూరు , దాకరం , చినకామనపూడి , కొర్రగుంటపాలెం , వణుదుర్రు , దేవపూడి ,వాడవల్లి యూపీ డి గ్రేడ్ కావడంతో ఆయా పాఠశాలలను 1-5 తరగతులను మాత్రమే నిర్వహిస్తున్నారు.ఈ పాఠశాలలను యధాస్థితిని కొనసాగించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ , ఎంపీటీసీ సభ్యులు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న పాఠశాలలను డి గ్రేడ్ చేయడంతో విద్యార్థులు మండలంలో సుమారు 10 కి.మీ దూరం వెళ్లాల్సి వస్తుందని ప్రయాణ సౌకర్యం లేని పరిస్థితులు ఉన్నాయని ప్రజా ప్రతినిధులుగా ఉన్న తమకు ఏమాత్రం సమాచారం అధికారులు తెలపడం లేదని ప్రోటోకాల్ పాటించడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

# పోలీసుల పిజిఆర్‌ఎస్‌కు 45 ఫిర్యాదులు





– ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కాగిత రహితంగా నిర్వహణ

ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ప్రజలకు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం ద్వారా పరిష్కారం కార్యక్రమమును నిర్వహించిన జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ,అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఉపయోగించి ఫిర్యాదుల ప్రక్రియను పారదర్శకంగా, కాగిత రహితంగా నిర్వహించినారు ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను స్వయంగా ఎఐ బోట్‌కు అంద చేసినారు.ఫిర్యాదు దారులు నేరుగా ఎఐ బోట్‌కి తెలియచేసిన వెంటనే వారిఫి ర్యాదు వివరాలనుడాక్యుమెంట్‌లోకి మార్చిన ఎఐబోట్.ఈ మొత్తం ప్రక్రియ పూర్తిగా డిజిటల్‌గా ఉంటుంది, దీనివల్ల కాగిత వినియోగం ఉండదు. ఫిర్యాదుదారులు తాము చెప్పిన విషయాలను తిరిగి వినవచ్చు, ఇది పారదర్శకతను పెంచుతుంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఆదేశాలపై ఇప్పుడు ప్రజలు తమ ఫిర్యాదులను సమీప సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు, సర్కిల్ పరిధిలో ఉన్న అధికారులకు లేదా జిల్లా ఎస్పీకి నేరుగా సమర్పిం చుకోవచ్చు అని,అలాగే ప్రజల సమస్యలపై వారి ఇంటి నుంచే ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేసేం దుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్ సైట్: %https://meeko sam.ap.gov.in%అందుబాటులో ఉన్నట్లు ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకో వాలంటే, 1100టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చు. మొత్తం 45 ఫిర్యా దులు అందాయి.వాటి గురించి ఎస్పీ, అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ఫిర్యాది దారులతో ముఖాముఖి మాట్లాడివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం





– ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

కైకలూరు, మేజర్ న్యూస్, కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని కైకలూరు మండలం శృంగవరప్పాడు గ్రామంలో కొల్లేరు ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి తాను కైకలూరు నియోజకవర్గం పర్యటనకు వచ్చిన సందర్భంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దలు కొల్లేరు సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని ఎంపీ తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ఎంపీగా విజయం సాధించిన అనంతరం కొల్లేరు ప్రాంత వాసుల సమస్యపై పూర్తి అవగాహన చేసుకున్నట్లు పేర్కొన్నారు. కొల్లేరు సమస్య పరిష్కారానికి నోచుకోదని,ఆ విషయంలో జోక్యం చేసుకోవద్దని కొందరు సన్నిహితులు తనను వాదించిన, కొల్లేరు ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్న తాను వారి పక్షాన నిలబడినట్లు ఎంపీ స్పష్టం చేశారు. సమస్య ఎప్పటిలోగా పరిష్కారం అవుతుందనే నిర్దిష్టమైన గడువు తాను చెప్పలేనని, కొల్లేరు సమస్యకు మాత్రం శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఘంటాపథంగా తెలియజేశారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగానే,మానవతా దృక్పథంతో కొల్లేరు ప్రజల సమస్యకు పరిష్కారం చూపుదామని భరోసా కల్పించాలని ఎంపీ తెలిపారు. ఈ పాంతంలో నెలకొన్న ఇతరత్రా సమస్యలను మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వివరించనునట్లు ఎంపీ పేర్కొన్నారు.అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేటికోటలో కొలువైన శ్రీశ్రీ పెద్దింటి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కొల్లి వరప్రసాద్ (బాబీ),బలే యేసు రాజు, తాడినాడ బాబు, ఎంపీపీ అడవి కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## మానవత సేవల్లో భాగస్వాములు కావాలి



ఉండి,మేజర్ న్యూస్ : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేసే సేవలలో భాగస్వాములు అవ్వాలని ఉండి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు. ఆదివారం ఉండిలో కొమ్మన నాగబాబు ఇంట్లో మానవత శాఖ నెలవారి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేసే భాగ్యం అందరికి దక్కదు అన్నారు. చైర్మన్ రుద్రరాజు యువరాజు, కోఛైర్మన్ దంగేటి రామలింగే శ్వరరావు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి రెండు కన్నీటి బొట్లు అయినా తుడవాలన్నదే మానవత ధ్యేయం అన్నారు. కన్వీనర్ కొమ్మన నాగబాబు, ట్రెజరర్ కేటీన్ సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణం విద్యా వంటికి మానవత పెద్ద పీట వేస్తుంది అన్నారు. సమావేశంలో రాములమ్మ, ఆంజనేయులు, ఆర్. ఎస్ బాబు, మహేష్, శివ వర్మ, తోట ఏసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల సంఖ్య పెంచాలి

గణేష్ భవాని, చింతపల్లి



నర్సాపురం, మేజర్ న్యూస్: రాష్ట్రంలో 85% పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాల కుటుంబాలలో ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం ఏర్పాటుచేసిన గురుకుల పాఠశాలలు పెరుగుతున్న జనాభాకు సరిపడగా లేవని అదనంగా పాఠశాలలు ఏర్పాటు చేసే చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్ కృష్ణయ్య బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని, బహుజన కులాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి గురు ప్రసాద్ లు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో దాసి రాజుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ కుటుంబాలకు తొలిమెట్టు అని సరిపడగా లేకపోవడం వల్ల ఈ వర్గాల పిల్లలు ప్రాథమిక దశలోనే చదువుకు దూరం అవుతున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపించటం లేదన్నారు. కులవృత్తులు, చేతి వృత్తులు, సంచార జీవితాలు గడిపే వారి కుటుంబాలలో గురుకుల పాఠశాలలు ఎంతో మార్పు తీసుకు వస్తాయని వారు అన్నారు. అదనంగా గురుకుల పాఠశాలల ఏర్పాటుతోపాటు, నూతనముగా ఐటిఐ నిర్మాణం చేపట్టాలన్నారు. వాటిలో ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలకు అవకాశం కల్పించి మంచి విద్య, మంచి ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## ఎస్ఐ అశోక్‌కు నివాళులర్పించిన బండారు



నరసాపురం, మేజర్‌న్యూస్: ఆలమూరు యస్ ఐ ముద్దాల అశోక్ ఇటీవల కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే.సోమవారం పట్టణంలోని 22 వ వార్డులో యస్ ఐ ముద్దాల అశోక్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అశోక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాద స్థితికి చేరుకున్న జువ్వలపాలెం వంతెన





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం జువ్వలపాలెం వద్ద16వ వార్డుకు, 12, 13 వార్డులకు అనుసంధానం అయ్యేవిధంగా ఏర్పాటుచేసిన వంతెన బీటల వారుతుంది. పలుచోట్ల రక్షణ కవచంగా కట్టిన సిమెంటు కట్టడాలు దెబ్బతిన్నాయి. గడిచిన కొంతకాలంగా తాత్కాలిక మరమ్మతులకు సైతం చోటు చేసుకోలేదు. ఈ వంతెనపై ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు కూడా ప్రయాణించడం వల్ల ఈ వంతెన మరింత దెబ్బతింటుంది. శివాలయంలో వంతెన వరకు సిమెంట్ రోడ్లు వేయడం వల్ల రద్దీ పెరిగి వంతెన పై మరింత ఒత్తిడి పెరుగుతుంది. వరద వచ్చినప్పుడు ఈ కాలువ నుండి ప్రవహిస్తున్న నీటి ఎద్దడి వల్ల వంతెన పై మరింత భారం పడుతుంది. ఈ వంతెన పూర్తిస్థాయిలో శిథిలావస్థకు రాకముందే ప్రత్యామ్నాయంగా మరో వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతిరోజు విజయవాడ నిడదవోలు మధ్యలో 45 రైళు ప్రయాణిస్తుంటాయి. ఇవి కాక పదుల సంఖ్యలో గూడ్స్ వాహనాలు ప్రయాణిస్తుండడం వల్ల జువ్వలపాలెం నుండి ఏరియా ఆసుపత్రి వైపు వచ్చేందుకు రాకపోకలకు కొంత అంతరాయం కలుగుతుంది. జువ్వలపాలెం నుండి ప్రభుత్వ ఆసుపత్రికి, కుంచనపల్లి గ్రామానికి తక్కువ దూరంలో ప్రయాణించే విధంగా కాలువ మీదుగా, రైల్వే ట్రాకులపై ఒక నూతన వంతెన నిర్మించాలని స్థానికుల కోరుకుంటున్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ సహకారంతో నిధులు సమకూరుస్తూ ఏర్పాటు దలిచిన వంతెన నిర్మాణానికి తొందరగా రూపకల్పన చేయాలని ఫలితంగా పెరుగుతున్న పట్టణ జనాభాకు మరింత సౌలభ్యంగా ఉంటుందని కోరుకుంటున్నారు.

## వైసిపి పాలనలో విద్యారంగం నాశనం

### టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంద్రు సందీప్



**భీమవరం,మేజర్ న్యూస్ :** వైసిపి పాలనలో విద్యారంగం నాశనమైందని, ఈసెట్ కౌన్సిలింగ్ పై మాజీ సిఎం జగన్ ప్రకటన హాస్యాస్పదమని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంద్రు సందీప్ పేర్కొన్నారు.సోమవారం భీమవరంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.వైసీపీ హయాంలో ఈసెట్ కౌన్సెలింగ్ 2022 సెప్టెంబర్, 2023లో జులై ఆఖరుకు కౌన్సెలింగ్ పూర్తి చేశారన్నారు. గతంలో ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు నిర్వహించారో వైఎస్ జగన్ కు తెలియదని ఎద్దేవా చేశారు. ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థ ను గాడిలో పెట్టడం జరిగింది, ఉద్యగ కల్పనకు ఆయన శక్తి వంచన మేరకు కృషి చేయడం జరుగుతుంది.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు చేయడం జగన్మోహన్ రెడ్డికి తగదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ భీమవరం నియోజకవర్గం అధ్యక్షుడు చెల్లబోయిన కిరణ్ కుమార్,తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి నాగబాబు, జువ్వాది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లలను చదివించుకుంటారో? మాన్పించుకుంటారో మీ ఇష్టం !

**పెనుమంట్ర,మేజర్న్యూస్ :** మీ స్కూల్ మీకు రాదు, మీ పిల్లలను చదివించుకుంటారో, మాన్పించుకుంటారో మీ ఇష్టం అంటూ స్థానిక విద్యాశాఖ అధికారులు అంటున్నారని మండల కేంద్రంలోని పెనుమంట్ర ఎల్.ఈ. ప్రాథమిక పాఠశాల ప్రాంతానికి చెందిన ఎస్సీ పేట నివాసులు ఎంపీపీ ఎల్ఈ స్కూల్ గురించి మరొకసారి సోమవారం స్థానిక తహసీల్దార్ కు ఇక్కడ, భీమవరంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తూ, వినతి పత్రాలు ఇచ్చారు.గడచిన పదిరోజులుగా చిన్నపిల్లల భవిష్యత్తు కోసం అయినా, మేము ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోలేదని గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రేవతి వాపోయారు.

ఈ పాఠశాల నుండి 3,4,5 తరగతుల పిల్లలని తరలించే విషయంలో ఎస్సీ కాలనీ వాసులు, విద్యా కమిటీ ద్వారా దొంగ తీర్మానం రాయించి,ఇక్కడ పిల్లలను దూరంగా పంపించిన స్కూల్ టీచర్స్ పై, ఎంఈఓ పై ఎంక్వయిరీ చేసి, మాకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు.అన్ని సౌకర్యాలతో నూతనంగా నిర్మించబడి ఉన్న మా ఎస్సీ స్కూల్లోనే, మా పిల్లలు చదువుకునే లాగా, ఏర్పాటు చేయాలని, అలాకాకుండా మీరు ఎస్సీ విద్యార్థుల విద్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ,ఈ ఫిర్యాదును, ఉద్యమంగా మార్చి, తీవ్రతరం చేస్తామని మా ఎస్సీలంతా తహసీల్దార్ ఆఫీస్ని, ఎంఈఓ ఆఫీస్ చుట్టుముడతామని ఫిర్యాదు పత్రంలో వారు పేర్కొన్నారు.

# రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకును కొనసాగించాలి

### ఆర్డీవోకు వినతిపత్రం




**నర్సాపురం, మేజర్ న్యూస్ :**ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలోని ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు రెన్యువల్ చేసుకోలేదనే కారణంతో మూసివేశారని, దీంతో నర్సాపురం, మొగల్తూరు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రెవెన్యూ డివిజనల్ అధికారి దాసి రాజుకు ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్ వినతి పత్రం అందజేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ ఫిర్యాదు చేశారు. గత పదేళ్లుగా నర్సాపురంలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు అత్యుత్తమ సేవలను అందిస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న గర్భిణులకు, వివిధ రకాల రోగులకు, రోడ్డు ప్రమాదాలు పాలైన వారికి సకాలంలో రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడిందన్నారు. తాను కూడా ఈ బ్యాంకు ప్రతినిధులు, సిబ్బంది సహాయ, సహకారాలతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వందలాది మందికి రక్తాన్ని అందించానని, 2015 సంవత్సరం నుంచి ఒక్క రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులోనే సుమారు 35 సార్లుకు పైగా రక్తదానం చేశానని అన్నారు. పాలకొల్లు, భీమవరం బ్లడ్ బ్యాంకులు ద్వారా రక్తాన్ని సేకరించి నర్సాపురం ఆసుపత్రులలో రోగులకు అందించడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ప్రజల సమస్యలను దృష్టిలోని పెట్టుకుని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకును రెన్యువల్ చేసే విధంగా కృషి చేసి నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసే వరకు కొనసాగించాలని ఆర్డీవో రాజు కు భగవాన్ తెలియజేశారు. ఉన్నతాధికారులకు తెలియజేసి నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఉండేటట్లు కృషి చేస్తానని ఆర్డీవో రాజు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 10 ఫిర్యాదులు




**తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్:** తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో పురపాలక సంఘ కార్యాలయం నందు ఈరోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు వచ్చిన గ్రీవెన్స్ సమాచారం టౌన్ ప్లానింగ్ (టిడ్కో)1, ఇంజనీరింగ్ విభాగం పై 2, పబ్లిక్ హెల్త్ పై 5, పెన్షన్ పై 2 మొత్తం ఫిర్యాదులు 10 అందినట్లు పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యం.యేసుబాబు, పురపా లక సంఘ ఇంజనీర్ వై వి రమణ, అసిస్టెంట్ కమిషనర్ డి రవికుమార్, ఏసిపి జి సీతారాం, మేనేజర్ యం రవి సుధాకర్, డాక్టర్ యన్ రాజు, టిపిఒ, రెవిన్యూ ఆఫీసర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మెప్మా సీఎంఎం, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, ఐ సి డి సి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలి



**యలమంచిలి, మేజర్న్యూస్ :** ఆక్వా రైతులకు సంబంధించి లాగిన్లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆక్వా రైతులు ప్రభుత్వాన్ని కోరారు మండలంలో ని కొంతేరు గ్రామంలో సో మవారం ఆక్వారైతులకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా యలమంచిలి మండల ఎఫ్.డి. ఓ అప్పారి ఏడుకొండలు మాట్లాడుతూ ఈ జోన్ లో ఉన్న పొలాలు ఆక్వా సాగునకు ఎంతో అనుకూలంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు, ఆక్వా సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కొంతేరు, అడవిపాలెం ఆక్వా రైతులకు కరెంట్ సబ్సిడీ రావడం లేదని ఏడుకొండలు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను ఉన్నతాధికారులదృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని ఆక్వా రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.హరి ప్రసాద్ విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ శిడగం శివాజీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనిని తక్షణం చూపాలి




**పెనుగొండ,మేజర్ న్యూస్:** ఉపాధి పనిని నిర్వహించడంలో పెనుగొండ మండలం టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ్ ,ఫీల్డ్ అసిస్టెంట్ సునీల్ కుమార్ నిర్లక్ష్యంగా ఉన్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే పాదుషా అన్నారు. సోమవారం ఉపాధి కార్మికుల సమస్యలపై పెనుగొండ మండల తహసిల్దార్ జి.అనిత కుమారికి వినతిపత్రం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెనుగొండ గ్రామంలో దొంగ గూడెం ప్రాంతంలో ఉన్న 100 మంది ఉపాధి కూలీలకు ఉపాధి పని చెప్పే విషయంలో ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉండటంవల్ల కార్మికులు నష్టపోయారన్నారు.

కార్మికులకు తక్షణం పనులు చూపాలని,70 రోజులు పనికి వెంటనే వేతనాలు చెల్లించాలని లేకపోతే కార్మికులకు న్యాయం జరిగే వరకూ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజం కోసమే పీ-4







**- మార్గదర్శకులు బంగారు కుటుంబాలకు చేయూత నివ్వాలి : జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**ఆర్థిక అంతరాలను రూపుమాపి పేదరికం లేని సమాజం రూపొందించాలన్నదే పీ4 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమం ఉద్దేశ్యాలను తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది ధనికులు మార్గదర్శకులై అత్యంత పేదలైన 20 శాతం బంగారు కుటుంబాలకు చేయూత ఇచ్చి వారిని అభివృద్ధి దిశగా నడిపించడమే పీ4 లక్ష్యమన్నారు.స్వర్ణాంధ్ర2047 కార్యక్రమంలో భాగంగా పేదరికం లేని రాష్ట్రాన్ని రూపొందించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా సమాజంలోఆర్థికఅసమానతలు తొలగించడంలో పారిశ్రామికవేత్తలు సహకరించాలన్నారు. ఇటీవల రాష్ట్రముఖ్యమంత్రి అగిరిపల్లి పర్యటనలో పిలుపు మేరకు నూజివీడు సీడ్స్ అధినేతలతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు గ్రామాలను దత్తత తీసుకున్నారన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనాభాలో 20 శాతం అతినిరుపేదలైన కుటుంబాలను 19, 905 కుటుంబాలను గుర్తించామన్నారు. ఈ బంగారు కుటుంబాలకు జిల్లాలో అతిసుసంపన్నమైన 10 శాతం ధనికులైన మార్గదర్శకులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకువచ్చి ఆయా కుటుంబాలకు ఉజ్వల భవిష్యత్తు అందించాలన్నారు. ఆసక్తి గల మార్గదర్శకులు పీ4 వెబ్సైటులో నమోదు అయివారి అభీష్టం మేరకుకుటుంబాలు,గ్రామాలనుదత్తత చేసుకోవచ్చన్నారు. జిల్లా యంత్రాంగం పరిశ్రమలు ఏర్పాటుచేసే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పెద్దఎత్తున ప్రోత్సాహం అందిస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు,పర్యావరణ పరిరక్షణ తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు జిల్లాయంత్రాంగానికి విరాళాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు,వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాష,ఉద్యానవనాలుశాఖ డిడి రామ్మోహన్,డీఈఓ వెంకటలక్ష్మమ్మ,స్కిల్‌డెవలప్మెంట్‌అధికారి జితేంద్ర, జిల్లాలోని వివిధ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం ద్వారా ఏడాది పాలనపై వివరించాలి

**దేశం ఇన్చార్జి రామరాజు**



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో సుపాలిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిమిత్తం క్లస్టర్స్,యూనిట్,బూత్,ఇన్చార్జిలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పార్టీ సభ్యులు, నాయకులు పాల్గొని ఏడాది పాలనలో అమలు జరిపిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణా అధికారి నాగరాజు, బూత్, యూనిట్, క్లస్టర్, పట్టణ, మండల కన్వీనర్ లకు శిక్షణా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్, మాజీ ఏఎంసి చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసా పురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చింతమనేని



**- తలసేమియా చిన్నారి వైద్యానికి సీఎం సహాయనిధికి వినతి**

**పెదవేగి,మేజర్ న్యూస్:** వేద, బడుగు, బలహీన వర్గాలకు మెరుగైన కార్పోరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సీఎం సహాయనిధి పథకాన్ని కొనసాగిస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన ముప్పిడి వసంత, శంకర్ల కుమార్తె మూడేళ్ల నువిక్ష ఏడాదికాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతోంది. విశాఖపట్నంలోని మహాత్మాగాంధీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రూ.35 లక్షలకు పైగా సొమ్ము అప్పుచేసి ఆ చిన్నారి చికిత్సకు ఖర్చుచేశారు. కూలి పనులతో జీవనం సాగించే ఆ కుటుంబం చిన్నారిని బతికించుకోవడం కోసం అవస్థలు పడుతోంది.ఈ నేపథ్యంలో ఆ బాలికకు మరింత మెరుగైన వైద్యం అందించాల్సి ఉందని, దీనికి రూ.30లక్షల వరకు వ్యయమవుతుందని, వైద్యానికి అవసరమైన సొమ్మును ఇప్పించాలని కోరుతూ సోమవారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ను కలిసి వేడుకున్నారు. చిన్నారి సువిక్ష ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే చిన్నారి వైద్యానికి అవసరమైన సొమ్ముకోసం సీఎం సహాయనిదినుంచి మంజూరు చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదకర వ్యాధులు పేద కుటు ంబాల జీవనాన్ని నిర్వీర్యం చేస్తాయన్నారు. రెక్కాడితేగాని డొక్క నిండని ఆ కుటుంబం భవిష్యత్ ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఉన్న కొద్దిపాటి ఆసరాను చిన్నారికోసం అమ్ముకుని,' చిన్నారికి చికిత్స చేయించారు. కూలీ పనులకెళ్లే ఆ తల్లిదండ్రులు ఆ చిన్నారి వైద్యానికి లక్షల రూపాయలు ఎలా తేగలరు.ఇలాంటి వారికి ఆసరా కల్పించడానికే సీఎం సహాయనిధి పథకం ఉందని ఆయన స్పష్టంచేశారు.కార్పోరేట్ వైద్యం మిద్య అనుకున్న పేదలకు ఎన్టీఆర్ వైద్యసేవద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. తలసేమియాతో బాదపడుతున్న చిన్నారి సువిళ్లకు అండగా ఉంటామని ప్రబాకర్ భరోసా కల్పించారు.

## ఉత్తమ సేవలతోనే సమాజంలో గుర్తింపు



**పెదపాడు,మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఇటీవల బదిలీపై వెళ్లిన ఐదుగురు ఉపాధ్యాయులను ప్రస్తుతం ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సమక్షంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు లోదర్వాల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మంచి సేవలు అందించినప్పుడే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని అన్నారు. మద్దాయి కుంట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు, పరస రాజేష్, జవాజి పద్మ,బి రాజశేఖర్,వెలమర్తి రవిబాబు వివిధ పాఠశాలకు బదిలీపై వెళ్ళారు ప్రస్తుత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బోర్రా శ్రీనివాసరావు,కే వెంకట కుమారి,ఎస్ రాంబాబు,కన్నా నాగ పోతురాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువా,పువ్వుల బొకే, జ్ఞాపికలు అందజేశారు.

## వీర పేరంటాలమ్మ హుండీ లెక్కింపు

**ఉండి,మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని వెలివర్రు గ్రామంలో వెంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వీర పేరంటాలమ్మ వారి హుండీ లెక్కింపు వచ్చే నెల రెండో తేదీ బుధవారం 10 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ భీమవరం వారి సమక్షంలో జరుగునని ఆలయ ఇన్చార్జి ఈవో తోట శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భక్తుల సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు బుధవారం 10 గంటలకు ఆలయ కమిటీ దేవాదాయ ధర్మదాయ శాఖ భీమవరం ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపుకు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## 40 సంవత్సరాలు ప్రభుత్వ సేవలను అందించటం గర్వకారణం

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లాల విభజనలో భాగంగా పశ్చిమగోదావరి తొలి ఇన్చార్జ్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిగా పనిచేసి సోమవారం పదవీ విరమణ పొందిన జి వి ఆర్ కె ఎస్ గణపతి రావు ను పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డి వీఆర్వో మొగలి వెంకటేశ్వర్లు దృశ్యాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 40 సంవత్సరములు పాటు ప్రభుత్వ సర్వీసులో సేవలందించడం గర్వకారణం అన్నారు. అంకితభావంతో పనిచేస్తూ ఎటువంటి రీమార్కు లేకుండా పదవి విరమణ పొందడం అంటే మామూలు విషయం కాదని అని అన్నారు. ఆయనను సహచర అధికారులందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా బిసి అధికారిగా పని చేసి పదవి విరమణ పొందుతున్న గణపతి రావు పూర్తి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు మౌలిక వసతులు కల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనిచేశారని వారి పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని కోరారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు, డ్వామా పిడి డా. కె.సిహెచ్ అప్పారావు, డీఈవో ఇ.నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయ రాజు, జిల్లా ఖజానాధికారి గణపతి ఆయన సేవలను కొనియా డారు. పలువురు జిల్లా అధికారులు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో అర్జీల పరిష్కారం అర్ధవంతంగా ఉండాలి





**– నిర్ణీత కాలంలో పరిష్కరించాలి : 302 అర్జీలు రాక : జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో(పిజిఆర్ఎస్)లో అందిన అర్జీల పరిష్కారం నాణ్యతతో అర్ధవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొని ప్రజల నుంచి 302 అర్జీలను స్వీకరించారు.అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు,ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, ఏస్సీ కార్పోరేషన్ ఈడి ఎం.ముక్కంటి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో అర్జీదారులను నుండి స్వీకరించిన ప్రతి అర్జీ పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బాధ్యతతో పనిచేయాలన్నారు.

– అందిన అర్జీలలో కొన్ని –చింతలపూడి మండలం అల్లిపల్లి గ్రామానికి చెందిన చక్రపు విజయ అర్జీనిస్తూ దస్తావేజులో పేరు తప్పుగా నమోదు కాబడిందని, సదరు పేరు సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉంగుటూరు మండలం కాకర్లమూడి తోటరామచంద్రాపురంకు చెందిన యడవల్లి జగ్గయ్య అర్జీనిస్తూ వ్యవసాయ భూమిపక్కన చెరువులు త్రవ్వడం వల్ల వారు ఎటువంటి బోదులు త్రవ్వకుండా ఆ చెరువుల నీరు తమ పొలాల్లోకి వచ్చి పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని ఈ సమస్యకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జంగారెడ్డిగూడెం కు చెందిన కె.సత్యనారాయణరెడ్డి అర్జీనిస్తూ రద్దుపరిచిన వీలునామాపై చేసిన మ్యూటేషన్ రద్దుపరిచి సాగుచేస్తున్న తమ భూమికి మ్యూటేషన్ చేయాలని కోరారు. పోలవరంకు చెందిన బత్తుల రత్నకుమార్ అర్జీనిస్తూ విద్యుత్ ఘాతంతో పాడిగేదె చనిపోయిన కారణంగా విద్యుత్ శాఖ నుంచి నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరారు. ఏలూరుకు చెందిన మహ్మద్ అబ్దుల్ అజీమ్ ఎం.ఎ.కె.ఎ. ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న దృష్ట్యా వెంటనే టీచర్లను నియమించాలని కోరారు. టి.నర్సాపురంకు చెందిన ఎ.విజయలక్ష్మి అర్జీనీస్తూ టి.నర్సాపురం నుండి బొర్రంపాలెం వెళ్లే రహదారిలో ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోస్టల్ ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ ప్రారంభం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు ఆర్.ఆర్. పేట, పోస్టల్ శాఖ వారి పార్సెల్ హబ్ బిల్డింగు నందు ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్ (ఐడిసి) ఏలూరు తపాలా సూపరింటెండెంట్ సురకత్తుల శ్రీకర్ బాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐడిసి ఏర్పాటు ద్వారా ఏలూరు పట్టణంలోని అయిదు తపాలా కార్యాలయాలు అనగా ఏలూరు పెద్ద పోస్ట్ ఆఫీస్, వెంకటరావు పేట, నరసింహారావు పేట, ఏలూరు రైల్వే స్టేషన్ ,ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు గల పోస్ట్ మాన్ సిబ్బంది ఒకే కేంద్రం నుండి ఉత్తరాల బట్వాడా చేయనున్నారు. ఈ ఐడిసి ద్వారా ఉత్తరాల బట్వాడా వేగవంతం,మెరుగైన సేవలు ప్రజలకు అందించే లక్ష్యంతో పోస్ట్ మాన్ సిబ్బందికి మోటార్ బైకుల మీద వెళ్ళే వెసులుబాటు కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ ఐడిసిలో ఆదివారం, సెలవు దినములలో ఉత్తరాల బట్వాడా జరిగే విధంగా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఈ కొత్త తరహ డెలివరీ విధానం యొక్క ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ తపాలా సూపరింటెండెంట్ డి.శ్రీనివాస రావు, పోస్టల్ ఇన్స్పెక్టర్ యు.చంద్ర శేఖర్, ఐడిసి ఇంచార్జ్ ఎం.శ్రీనివాస రావు,టౌన్ నందరి ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ మహేష్





**కైకలూరు,మేజర్‌న్యూస్:** పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పర్యటనలో భాగంగా ముందుగా కైకలూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. జిఎం సి బాలయోగి భవన నిర్మాణాన్ని పరిశీలించారు.

కైక లూరు నియోజకవర్గంలో సుమారుగా 300 క్రైస్తవ సంఘాలు ఉన్నాయని తాము సభలు సమావేశాలు శుభ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ భవనం అవసరం ఉందని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. క్రిస్టియన్ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి అవసరమైన 25 సెంట్లు స్థలం కేటాయించేలా అధికారులను పుట్టా మహేష్ కుమార్ కోరారు. నియోజకవర్గంలోని క్రైస్తవులకు కమ్యూనిటీ భవనం నిమిత్తం జగనన్న గ్రీన్ విలేజ్ లో స్థలం కేటాయించాలని చర్చి పాస్టర్స్ మహేష్ కుమార్ కి విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీ మహేష్ పాల్గొని మాట్లాడుతూ విధి నిర్వహణ అంకితభావంతో పని చేసిన అధికారి ప్రజల మన్ననలు అందుకున్నారని, ఎంపీడీవోగా పని చేస్తూ పదవి విరమణ చేసిన యలమంచిలి వి ఎస్ ఆర్ ఎస్ సూర్యప్రకాష్ రావు దంపతులకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించి సాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం శేష జీవితం సుఖసంతోషాలతో జీవించాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు, కొల్లి వరప్రసాద్, ఎంపీపీ అడవి కృష్ణ, తోట లక్ష్మి, మంగినేని రామకృష్ణ క్రైస్తవ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందికి వేతనాలివ్వాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నగరపాలక సంస్థ లలో, పురపాలక సంఘాలలో, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందికి స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం స్థానిక ఆర్ ఆర్ పేట ఎస్ ఆర్ టు వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించిన గేటు మీటింగ్లో మాట్లాడుతూ సంవత్సరాలు తరబడి అతి తక్కువ వేతనాలతో మున్సిపల్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్,ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి నాయకత్వం లోని ఎన్డీఏ కూటమి ఎన్నికల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ , కాంట్రాక్టు ఉద్యోగ సిబ్బందిని తమ కూటమి అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు ఉద్యోగ కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు,ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి నాగేశ్వరరావు,కోశాధికారి బి నారాయణ రావు, యూనియన్ నాయకులు నారా శ్రీను,కందుల శ్రీనివాస్, అప్పారావు తదితరులు నాయకత్వం వహించారు.

## నేడు రామసింగవరం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం పెదవేగి సెక్షన్ రామసింగవరం సబ్ స్టేషన్ పరిధిలోఉన్న రామసింగవరం, ఆసన్నగూడెంలలో ఆర్‌డిఎస్ఎస్ పథకంలో పనుల నిమిత్తం జూలై, 1వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఆపరేషన్ సర్కిల్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.కనుక వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఏఆర్ అదనపు ఎస్పీ శేఖర్‌కి పోలీసుల వీడ్కోలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) విభాగానికి వెన్నుగా నిలిచిన అదనపు ఎస్పీ ఎన్.ఎస్.ఎస్. శేఖర్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంలో ఆయన సేవలను స్మరించుకుంటూ పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా వీడ్కోలు కవాతు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఆర్ఐ పవన్ కుమార్ నేతృత్వంలో ఏఆర్ సిబ్బంది శేఖర్‌కి గౌరవ వందనం సమర్పించారు. అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు మాట్లాడుతూ ఆయనకు ఆరోగ్యంగా, ఆనందంగా పదవీ విరమణ అనంతరం జీవితం కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అధికారులు, సహచరులు ఆయన సేవలను కొనియాడుతూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియ చేశారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ శేఖర్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన అనుసరించిన విధేయతా మార్గదర్శకాలు తదుపరి తరాల పోలీస్ సిబ్బందికి ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఏఆర్‌డీఎస్పీ చంద్ర శేఖర్, ఆర్.ఎస్.లు , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.